నీరా కేఫ్‌లు వచ్చేశాయ్..

మార్కెట్‌లోకి మోడ్రన్ కల్లు దుకాణాలు

- అందుబాటులో తాటి, ఈత, కొబ్బరి, ఖర్జురా లాంటి ఫ్లేవర్స్
- కల్లు కాంపౌండ్‌ల స్థానంలో నీరా కేఫ్‌లు..
- బ్రాండ్ సక్సెస్ ఐతే పరిశ్రమ స్థాయికి గీత వృత్తి..
- నగరంలోని నీరా కేఫ్ రెండేళ్లు లీజుకు టెండర్లు..
- బిడ్ ఫైలింగ్‌కు ఈనెల 28న చివరిరోజు..
- వెల్లడించిన బీసీడబ్ల్యూ జిల్లా ఉప సంచాలకులు బి.కేశురాం

ఆంధ్రప్రభ, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : తాటి కల్లు, ఈత కల్లు వీటి గురించి తెలియని వారు బౌశా ఉండరేమో.. గ్రామీణ ప్రాంతంలో తాటి వనం, ఈత వనం వందలాది చెట్లు ఒక చోట ఉండటం పండుగ పబ్బం ఏదైనా ఇంటికి స్వచ్ఛమైన కల్లు కుండ దిగడం ప్రతి ఒక్కరు చిన్నతనంలోనో ఎప్పుడో ఒకసారి చూసి ఉంటారు. అదే పట్టణ ప్రాంతంలో ఐతే కల్లు కాంపౌండ్ పేరుతో తాటి, ఈత కల్లు విక్రయించడం జరుగుతుంది. ప్రకృతి సిద్ధంగా దొరికే కల్లుని డైజోఫామ్, క్లోరోఫామ్ లాంటి రసాయనాలు కలిపి కృత్రిమంగా తయారు చేయడంతో ప్రాణాంతకంగా మారి జనం మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం కల్లు కాంపౌండ్‌లను ఆధునికరించి మాడ్రనైజేషన్ చేసే ఆలోచనే నీరా కేఫ్. తాటి, ఈత చెట్ల నుండి సేకరించిన స్వచ్ఛమైన కల్లు యధావిదంగా అందించేందుకు హుస్సేన్ సాగర తీరంలో భాగ్యనగర వాసులకు అందుబాటులో ఆధునిక కల్లు దుకాణం (నీరా కేఫ్) ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఇక్కడ స్వచ్ఛమైన నీరా తోపాటు తెలంగాణ వంటకాలను ఆస్వాదించేలా ఏర్పాట్లు ఉన్నాయి.

నీరా కేఫ్ లీజుకు టెండర్ల ఆహ్వానం

హైదరాబాద్‌లోని నీర కేఫ్ రెండు సంవత్సరాల పాటు నిర్వహించడానికి గీత కార్మిక సంఘాల నుండి టెండర్లు ఆహ్వానిస్తు నట్లు రంగారెడ్డి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం, ఉప సంచాలకులు బి.కేశురాం తెలిపారు. టెండర్‌కు సంబందించి రూ.1000లు ఎండి, టిఓడిడిపై టాపర్స్ నిఓఓపి ఫైనాన్సు కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ (నీర కేఫ్) పేరిట డిడి తీయాలని, ఎక్సైజ్‌డిపార్టుమెంటు సర్టిఫికేట్, లైసెన్స్, కుల ధృవీకరణ పత్రం, ఐడి ప్రూఫ్, ఈఎండిరూ. రెండు లక్షలు, సొసైటీ తీర్మానం చేసిన లెటర్, అవసరం ఉంటాయని ఆసక్తి వున్న వారు పాల్గొనవచ్చని సూచించారు. బిడ్ ఫైలింగ్ చివరి తేది ఈ నెల 28 అని వివరించారు. మరింత సమాచారం కోసం వెబ్‌సైటు నందు గాని, దగ్గరలో గల ఎక్సైజ్ డిపార్టుమెంటు నందు గాని సంప్రదించాలని సూచించారు.

బ్రాండ్ సక్సెస్ ఐతే...

రుచికి రుచి పైపెచ్చు ఆల్కహాలు, మత్తు లేని దేశీయ పానీయం. నీరాపై జనంలో మంచి క్రేజీని పెంచి బ్రాండ్ డెవలప్ చేస్తే విదేశీ శీతల పానీయాలు (కూల్ డ్రింక్) ఇంకా వైన్, వోడ్కా లాంటి మద్యంకు ప్రత్యామ్నాయంగా స్వచ్ఛమైన దేశీయ నీరా చేరితే ఆదాయం పెరగడం తో పాటు అనాదిగా వస్తున్న గీత వృత్తి పరిశ్రమ స్థాయి చేరే అవకాశం ఉంది. ఇంగ్లీషు మద్యపానం అందుబాటులోకి రాకముందు రారాజుగా వెలుగొందిన సహజ సిద్ధమైన సుర పానీయం తాటి, ఈత కల్లు వెన కబడిపోయి పేద వర్గాలకే పరిమితం అయ్యింది. ప్రాణాలను హరించే ఇంగ్లిష్ మద్యంకు ప్రత్యామ్నాయంగా ఔషధగుణాలు కలిగిన శుద్ధమైన కల్లు తీసుకురావాలి. ఆరోగ్యం పై ప్ర జల్లో వచ్చిన మార్పులో భాగంగా చెక్కర, బెల్లంలకు ప్రత్యామ్నాయంగా తాటి బెల్లం వాడకం పెరిగింది. మార్కెట్‌లో రకరకాల మద్యం బ్రాండ్లు ఉన్నట్లే ప్రకృతి సిద్ధంగా లభించే కల్లులకు బ్రాండ్ స్థాయి తీసుకొస్తే కులవృత్తి పరిశ్రమ స్థాయికి ఎదుగుతుందని తర తరాలుగా వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న గీత వృత్తి నేటి తరం వారసత్వంగా అందుకునే అవకాశం ఉంది. లేని పక్షంలో చెట్లు ఎక్కి కల్లు తీసేవారు భవిష్యత్తులో దొరకడం కష్టం. కేవలం కుర్చికోసం మాత్రమే రాజకీయంచేసే పాలకుల చిత్త శుద్ధికి ఇది పరీక్ష. .

బయట నుంచి ఎదో కేఫ్ లోపలకు వెళ్తే మోడ్రన్ సెటప్.. అందమైన కుర్చీలు ముందు బేబుళ్లు, కుర్చీలో దర్జాగా కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ సర్వ్‌లు అందించే తెల్లటి పానీయం మెల్లగా తాగుతూ, రుచి చూస్తూ, ఎంజాయ్ చేస్తున్న జనం. చాయ్ కేఫ్, కాఫి కేఫ్ మారేదో అనుకుంటే ఖచ్చితంగా ఎక్కడో కాలేసినట్లే. కాష్ట ప్రభుత్వం నీరాకేఫ్‌ల పేరుతో తెచ్చిన మాడ్రన్ కల్లు దుకాణం. దర్జాగా కూర్చొని స్వచ్ఛమైన కల్లు తాగి చిల్ అయ్యే అవకాశం నగర ప్రజలకు వచ్చేసింది. అవును మీరు చదువుతున్నది నిజమే.! ఇదివరకు అయితే అపరిశుభ్రమైన వాతావరణం లో కల్లు కాంపౌండ్‌లలో జనం కల్లు సేవించేవాళ్లు. ఇప్పుడు కథ మారింది. కాఫీ షాప్, బిస్కీమ్రీ పార్లర్ స్థాయిలో మాడ్రన్‌గా ఏర్పాటు చేసిన నీరాకేఫ్‌లో దర్జాగా తాగొచ్చు. భాగ్యనగరంలో అందుబాటు లోకి వచ్చింది.పండుగ,పబ్బం ఏదైనా కమ్మటితాటి కల్లు,నాటు కోడి కూర అన్నట్లుగా ముఖ్యమైన సురా పానం కాస్తా.. ఇంగ్లిష్ మద్యం వచ్చాక పేదోడి మద్యంగా మారిపోయింది.నీరా కేఫ్ బ్రాండ్ సక్సెస్ చేసి మద్యం,శీతల పానీయాలకు ప్రత్యామ్నాయం గా తేగలిగితే గీత వృత్తి పరిశ్రమ స్థాయికి చేరే అవకాశం ఉంది. నీరాకేఫ్ రెండు సంవత్సరాల పాటు నిర్వహించడానికి గీత కార్మిక సంఘాల నుండి టెండర్లు ఆహ్వానిస్తున్నామని ఈ నెల 28 లోపు బిడ్ పైలింగ్ చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం, ఉప సంచాలకులు బి.కేశురాం తెలిపారు.

నీరాలో పుష్కలంగా పోషకాలు..

తాటి, ఈత, కొబ్బరి, ఖర్జురా ఏ చెట్టు నుండి తీసిన నీరాలో ప్రొటీన్, ఐరన్, పొటాషియం, కాల్షియం, విటమిన్ ఏ, బి, సి, బీ-6, బీ-12 తోపాటు మొత్తం 20 అమైనో ఆసిడ్స్‌లో 18 అమైనో యాసిడ్లు ఇంకా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల రోగ నిరోధకశక్తిని పెంచడం, గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ స్థాయిలో ఉండటం వల్ల డయాబెటిక్ రోగులకు ఇబ్బంది లేదు. మలబద్ధకం, అజీర్తి, గ్యాస్ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాలేయ పనితీరును మెరుగు పరచడంలో నీరా సహాయ పడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది సహజసిద్ధమైన ఇమ్యూనిటీ బూస్టర్ .ఇనోసిటాల్ పుష్కలంగా ఉండటం వల్ల కంటి చూపును, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందిమాత్ర సంబంధిత వ్యాధులు విషయంలో ప్రభావవంతంగా పనిచేస్తుందని మూత్రపిండా ల్లో రాళ్లు ఏర్పడితే నీరా తాగడం వల్ల సమస్యను తగ్గించవచ్చని వైద్య నిపుణులు సైతం సూచిస్తున్నారు.

ఆల్కహాలు లేని సహజసిద్ధ పానియం..

తాటి, ఈత చెట్లతోపాటు కొబ్బరి, ఖర్జూర, జీలుగ చెట్ల నుంచినీరాను తీస్తారు. కల్లుకు, నీరాకు చాలా వ్యత్యాసం ఉంది.చెట్ల నుంచి కల్లు తీసే ముందు మొదటి దశలో వచ్చే పానీయం నీరాగా చెప్పుకోవచ్చు. ఆల్కహాలు లేని సహజసిద్ధమైన ద్రవం నీరాకు కాస్త ఎండ వేడి తగిలితే పులిసి కల్లుగా మారుతుంది. కల్లు తీసే ముందు కుండలో స్వల్ప పరిమాణంలో నీరు, మడ్డి (పాతకల్లు) కలిపి చెట్టుకు కట్టడం ద్వారా కల్లు లభిస్తుంది. అయితే నీరా గీసే ముందు అమర్చిన కొత్తకుండలో ఎలాంటి నీరు, మడ్డి వేయకుండా వచ్చే నీరా పానీయం ఎలాంటి మత్తు కలిగించదు.

మేడిపల్లి సీఐ శంకరయ్యకు ప్రజాసంక్షేమ సంఘం శుభాకాంక్షలు

మేడిపల్లి, మార్చి 20 (ఆంధ్రప్రభ) : మేడిపల్లి పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నియమితులైన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్. శంకరయ్యని శుక్రవారం మేడిపల్లి మండల ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుళ్ళ బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కళ్లెం అశోక్ గౌడ్, కేతావత్ దేవ్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి ఈద చెన్నయ్య, కోశాధికారి ఉడతల బాలకృష్ణ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సుదగాని సంతోష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు ఆరేంద్రబాబు, మల్లం వెంకటేష్ గౌడ్, యేసు రాజు, రమేష్ యాదవ్, సంపత్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

· ముద్రాలోన్ పేరుతో సైబర్ మోసం

పెద్దేముల్, మార్చి 20(ఆంధ్ర ప్రభ) : ముద్రాలోన్ ఇప్పిస్తామంటూ సైబర్ నేరగాళ్లు చేసిన ఫోన్ కాల్ నమ్మి ఒక వ్యక్తి వేల రూపాయలు పోగొట్టుకున్న సంఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబందించి పెద్దేముల్ ఎస్ఐ ఎం. ప్రశాంత్ వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం పెద్దేముల్ మండల పరిధిలోని బండమీదిపల్లి గ్రామానికి చెందిన దుబ్బాని శేఖర్ అనే వ్యక్తికి గత నెల 27న 9046854554 అనే నంబర్ నుండి ఫోన్ వచ్చింది. అవతలి వ్యక్తి తనకు రూ. 5లక్షల ముద్రా లోన్ మంజూరైందని చెప్పగా, బాధితుడు మొదట తనకు అవసరం లేదని నికారించాడు. అయితే మార్చి 2వ తేదిన మళ్లీ అదే నంబర్ నుండి ఫోన్ చేసిన నేరగాడు ఈరోజే ఆఖరి రోజు , వెంటనే స్పందించక పోతే లోన్ రద్దవుతుందని నమ్మబలికాడు. దీంతో బాదితుడు లోన్ కావాలని కోరగా నేరగాడు ఒక ఓటిపి పంపిస్తానని అది చెబితే ప్రక్రియ పూర్తవుతుందని తెలిపాడు. బాధితుడు తన ఫోన్ కు వచ్చిన ఓటిపిని చెప్పి చెప్పగానే అతని ఖాతా నుండి నాలుగు విడతలుగా రూ. 4500 , రూ. 9433, రూ.9433, రూ.21699 మొత్తం రూ. 45,065 విత్ డ్రా అయ్యాయి. కానీ బాధితుడు తన ఖాతాని రెండు రోజుల క్రితం చెక్ చేసుకోగా మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. దీంతో పెద్దేముల్ పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సైబర్ నేరగాళ్ల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
-ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్

సైబర్ నేరగాళ్ల పట్ల పెద్దేముల్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ మండల ప్రజలకు పలు సూచనలు సూచించారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ నమ్మి ఎట్టి పరిస్థితుల్లోను ఓటిపి, బ్యాంక్ వివరాలు చెప్పకూడదు. అపరిచిత లింకులకు క్లిక్ చేయరాదు. వాట్సాప్ ద్వారా వచ్చే అనుమానస్పద ఆప్లికేషన్లను డౌన్‌లోడ్ చేయకూడదు. ఒక వేళ సైబర్ మోసానికి గురైతే , వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 1930, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. సకాలంలో ఫిర్యాదు చేయడం ద్వారా పోగొట్టుకున్న సొమ్మును తిరిగి పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 501, సలీకాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్ మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారిలో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా వేలం తేదీన ఉ॥11.00గం॥లుగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

వేలం తేది : 30.03.2026న ఉ॥11.00గం॥లకు

క్ర.సం.	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు
1	జూబ్లీహిల్స్	103942521266	కుర్వ అనంతయ్య

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా వేలం రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్